భోగాపురం నుంచి విమానం ఎగిరేనా?

మరో 15 నెలల్లో విమానాశ్రయం ప్రారంభోత్సవంపై నీలినీడలు

ప్రధాన పనుల కోసం సేకరించిన భూమికి నేటికి అందని పరిహారం

కొనసాగుతున్న ప్రధాన టెర్మినల్ భవనం పనులు

ప్రజాశక్తి-భోగాపురం (విజయనగరం జిల్లా)

భోగాపురం విమానాశ్రయం నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ 2026 జూన్ నాటికి మొదటి విమానం ఎగురుతుందని ప్రభుత్వం ఖరాఖండిగా చెబుతున్నా ఆ నాటికి ప్రారంభోత్సవం అవుతుందో లేదోనన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. విమానాశ్రయం లోపల పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ విమానాశ్రయానికి వెళ్లేందుకు అవసరమైన ప్రధాన రహదారి పనులు నత్తనడక సాగుతున్నాయి. హైవేపై నిర్మించాల్సిన వంతెన నిర్మాణానికి సంబంధించి సేకరించిన భూమికి నష్ట పరిహారం ఇంకా ఇవ్వలేదు. దీంతో ఈ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. విద్యుత్ సరఫరా చేసే సబ్‌స్టేషన్ నిర్మాణానికి సేకరించిన భూమికి, అలాగే భద్రతా సిబ్బంది నివాస గృహాలకు సంబంధించి సేకరించిన భూమికి పరిహారం ఇంకా రైతుల ఖాతాల్లో జమకాలేదు. నందిగాం వద్ద నిర్మించిన తాగునీటిని సరఫరా చేసే ప్లాంటు వద్ద నేటికీ విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి గడువు మరో 15 నెలలే ఉంది. ఇవన్ని పూర్తి చేస్తేనే అనుకున్న సమయానికి విమానం ఎగురుతుంది. ఈ సమస్యలను అధిగమించి అనుకున్న సమయానికి ప్రారంభోత్సవం జరుగుతుందా? అనే దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

హైవేపై నేటికి నోచుకోని ప్రధాన రహదారి వంతెన పనులు

ప్రధానంగా ఇటు విశాఖ, విజయనగరం వైపు నుంచి అటు శ్రీకాకుళం నుంచి వచ్చేవారు విమానాశ్రయానికి వెళ్లాలంటే హైవేపై ఉప్పాడపేట జంక్షన్ వద్ద ట్రంపెట్ ఆకారంలో వంతెన నిర్మించాల్సి ఉంది. ఇదే విమానాశ్రయానికి ప్రధానమైన కనెక్టవిటీ రహదారి. కాని, నేటికీ ఇక్కడ పనులే ప్రారంభం కాలేదు. ఇది పూర్తయితేనే విమానాశ్రయానికి వెళ్లేందుకు వీలుపడుతుంది. ఇక్కడ హైవేను ఆరు లైన్లుగా విస్తరించిన సమయంలో విమానాశ్రయానికి వెళ్లేందుకు కేవలం బ్రిడ్జి నిర్మించి వదిలేశారు. ఇక్కడ సుమారు 13 ఎకరాలను భూమిని గతంలో సేకరించారు. ఇందులో ఒకవైపు సేకరించిన భూములకు హైవే అథారిటీ సంస్థ, విమానాశ్రయం వైపు వెళ్లే భూములకు ప్రభుత్వం పరిహారం ఇచ్చేందుకు అప్పట్లో నిర్ణయించారు. అయితే, ఇక్కడ భూముల విలువ అధికంగా ఉండడంతో ఇప్పుడంత పరిహారం ఇవ్వలేమని హైవే అథారిటీ సంస్థ చేతిలెత్తేసింది. దీంతో ఈ భారం కూడా ప్రభుత్వం పైనే పడింది. చివరకు ఇటీవల ఇందులో ఆరు ఎకరాలకు పరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. ఇంకా రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. మిగతా భూమికి పరిహారం ఎప్పుడు వేస్తారో? ఆఘమేఘాలపై జరగాల్సిన ట్రంపెట్ వంతెన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో? తెలియని పరిస్థితి నెలకొంది.

పరిహారం ఇచ్చేదెప్పుడు... పనులు ప్రారంభమయ్యేదెప్పుడు?

సబ్‌స్టేషన్, భద్రతా సిబ్బంది నివాస గృహాలకు సంబంధించిన భూమికి ఇంకా రైతుల ఖాతాల్లో నష్ట పరిహారం జమకాలేదు. ముక్కాం వెళ్లే రహదారిలో కొండ్రాజుపాలెం సబ్‌స్టేషన్ వద్ద సుమారు రెండేళ్ల కిందట భూసేకరణ చేశారు.

ఇక్కడ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించి విమానాశ్రయానికి విద్యుత్తు సరఫరా చేయాల్సి ఉంది. రైతులకు వారం రోజుల క్రితం పరిహారం వారి ఖాతాల్లో పడింది. కానీ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. విమానాశ్రయానికి నిత్యం మూడు షిఫ్టుల్లో పనిచేసే భద్రతా సిబ్బందికి నివాస గృహాలను నిర్మించాల్సి ఉంది. దల్లిపేట పంచాయతీ గాలిపేట వద్ద భూసేకరణ చేశారు. ఇక్కడ కూడా రైతుల ఖాతాల్లో నష్టపరిహారం పడలేదు. విమానాశ్రయానికి తాగునీటిని సరఫరా చేసేందుకు నందిగాం సమీపంలో చంపావతి నదిలో తాగునీటి బావుల నిర్మాణం రెండు నెలలు కిందటే పూర్తయింది. కానీ, ఇక్కడ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం సుమారు రూ.3 కోట్లు ఇంకా చెల్లించలేదు. దీంతో, ప్రస్తుతం నీటిని సరఫరా చేసే అవకాశం లేకపోవడంతో ఇటీవల ట్రయల్ రన్ కోసం జనరేటర్‌ను ఉపయోగించాల్సిన పరిస్థితి వచ్చింది. విమానాశ్రయం బయట జరగాల్సిన ఇలాంటి చిన్న చిన్న పనులు కూడా జరగకపోవడంతో విమానాశ్రయం మరో 15 నెలల్లో ఎలా పూర్తవుతుందని పలువురు అంటున్నారు. ఉప్పాడపేట వద్ద ప్రధాన కనెక్టివిటీ రహదారికి అనుసంధానమైన వంతెనను హైవేపై పూర్తి చేయాల్సి ఉంది. ఇన్ని పనులు ఇంకా పెండింగ్‌లో ఉండడంతో వచ్చే జూన్ నాటికి విమానాశ్రయం ప్రారంభంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

'డిఎస్‌సి' విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

కలెక్టరేట్ ఎదుట ఉన్న షాపుల నుంచి భిక్షాటన చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న డిమాండ్ చేశారు. డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగులు గురువారం కడప జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేసి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని డిఎస్‌సి నోటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి సంతకం చేశారని, కానీ నేటికీ నోటిఫికేషన్ విడుదల కాలేదని తెలిపారు. డిఎస్‌సి విడుదలలో కాలయాపన చేస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. నోటిఫికేషన్ లేక లక్షలాది మంది నిరుద్యోగులు లక్షలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో ఉద్యోగాలు రాక వలస బాట పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగానికి చీకటి రోజులు

- వైసిపి ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ విమర్శ
- ప్రజలపై రూ.15,485 కోట్ల భారం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ రంగానికి చీకటి రోజులు వచ్చాయని వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఛార్జీలు పెంచబోమని చెప్పిన టిడిపి అధినేత చంద్రబాబు ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలపై ఏకంగా రూ.15,485 కోట్ల భారం వేశారని తెలిపారు. వాడుకున్న విద్యుత్ కంటే బిల్లు ఎక్కువ వస్తోందని, ఏడాదైనా గడవకముందే భారాలు మోపుతున్నారని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 50 శాతం ఎక్కువగా కరెంటు ఛార్జీలు పెరిగాయని తెలిపారు. ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేస్తామని చెప్పి వంచించారని, మరోవైపు టైమ్ ఆఫ్‌ది డే, విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో దొడ్డిదారిన బిల్లులు పెంచి వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. సాయంత్రం ఆరుగంటల నుండి పదిగంటల వరకూ ఒకరేటు, మిగిలిన సమయంలో మరోరేటుతో వినియోగదారులపై ఎనలేని భారాలు మోపుతున్నారని పేర్కొన్నారు. ప్రతి యూనిట్‌పై రూ.0.40 భారం వేస్తున్నారని అన్నారు. చిరువ్యాపారుల పరిస్థితి మరీ ఘోరంగా తయారైందని యూనిట్‌కు రూపాయి వరకూ భారం వేస్తున్నారని వివరించారు. ప్రజలపై వేసే భారాలను ముక్కలు ముక్కలుగా చేసి వసూలు చేయాలని చంద్రబాబు ప్లాను చేశారని అన్నారు. 2014-19లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో యూనిట్ విద్యుత్‌కు రూ.4.84కు ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. సోలార్ ఎనర్జీలో 35 పిపిఏలు, విండ్ పవర్‌లో 133 పిపిఏలు చేసుకున్నారని పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2.49కే ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. సెకీతో ఒప్పందం చేసుకోకపోయి ఉంటే ప్రజలపై రూ.50 వేల కోట్ల భారం పడేదని అన్నారు. చంద్రబాబు పాలనలో డిస్కమ్‌లు నష్టాల పాలయ్యాయని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION), ADONI
S.O.P No. 04/2024

Between:
G. Anil Kumar. ...Petitioner
Vs
S. Sujatha & 10 Others. …Respondents

PUBLIC NOTICE

Whereas the petitioner has filed the above petition against the respondents for issuance of a succession certificate in his favor with respect to the death benefits of Late Lakshmamma D/o Late Hussainappa of Kalugotla Village, Yemmiganur (M), who was serving as an ASI in the police department. As per the orders of the Hon'ble Court, this public notice is hereby issued, inviting any interested parties to raise objections, if any. The matter is posted for hearing on 28/04/2025. Therefore, anyone having any objections to the claim of the petitioner may appear in person or through their advocate before the Hon'ble Court on 28/04/2025 at 10:30 A.M

L.K. Jeevan Singh,
B.E, LL.B
Advocate for Petitioner.

పక్షులపై విషప్రయోగం

- దేవుదల ఉన్నత పాఠశాలలో మరణించిన కాకులు, పావురాలు
- స్వల్ప అస్వస్థతకు గురైన విద్యార్థులు

ప్రజాశక్తి- రేగిడి (విజయనగరం జిల్లా)

పాఠశాల ఆవరణంలో మృతి చెందిన పక్షులు

విజయనగరం జిల్లా రేగిడి మండలంలోని దేవుదల జెడ్‌పి ఉన్నత పాఠశాలలో కాకులు, పావురాలను పట్టుకునేందుకు పాలకొండ నుంచి వచ్చిన నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం క్లాస్ రూమ్‌ల వద్ద, చెట్లపైన విషంతో కూడిన పౌడర్ చల్లడంతో కాకులు, పావురాలు మృతి చెందాయి. ఈ విష ప్రయోగంతో కొందరు విద్యార్థులు సైతం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం భోజనంలో ఈ విషం కలిసిందేమోనన్న అనుమానంతో పాఠశాలలో చదువుతున్న 121 మంది విద్యార్థులు భోజనం తినేందుకు నిరాకరించారు. దీంతో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాఠశాల చుట్టూ పరిశీలించారు. చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు పాఠశాల గ్రౌండ్‌లోనూ ఎక్కడపడితే అక్కడ కాకులు, పావురాలు మృతి చెంది ఉండటాన్ని గమనించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి ఫిర్యాదు చేశారు. స్థానిక వైసిపి నాయకులు కుప్పిలి గవరయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారంతా గాలింపు చేయగా నలుగురు గుర్తు తెలియని వ్యక్తుల్లో ముగ్గురు తప్పించుకోగా ఒకరిని పట్టుకున్నారు. అతనిని పోలీసులకు అప్పగించారు.

పొగాకు రైతుల నిరసన

- ధర దక్కలేదని తగలబెట్టిన వైనం

ప్రజాశక్తి-మద్దిపాడు (ప్రకాశం జిల్లా)

జాతీయ రహదారిపై పొగాకును తగలబెడుతున్న రైతులు

తెల్లబర్లీ పొగాకుకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదంటూ వాటిని తగలబెట్టి రైతులు నిరసన తెలిపారు. నకరికల్లు, నూజెండ్ల, దొనకొండ, సంతమాగులూరు, ఈపూరు, వినుకొండ తదితర మండలాల నుంచి పొగాకు బేళ్లను మద్దిపాడు వేలం కేంద్రానికి గురువారం రైతులు తీసుకువచ్చారు. వేలం జరిగే క్రమంలో బొమ్మిడాల కంపెనీ పలు షరతులు విధించింది. వేలం జరిగేటప్పుడు రైతులు ఉండరాదని, అలా ఉంటే తాము కొనుగోలు చేయలేమని చెప్పింది. దీంతో రైతులందరూ వేలం కేంద్రం నుంచి బయటకు వచ్చారు. మొత్తం 600 బేళ్లలో 500 బేళ్లను కొనుగోలు చేసేందుకు కంపెనీ వారు నిరాకరించారు. మిగిలిన బేళ్లను కేజీ చొప్పున రూ.40 నుంచి రూ.60గా ధర నిర్ణయించింది. దీంతో రైతులు ఆగ్రహించారు. కంపెనీ వారు చెబితేనే వేలం కేంద్రం వద్దకు పొగాకును తీసుకువచ్చామని, తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత కొనుగోలు చేయకుండా ధర తగ్గించడం దారుణమని మండిపడ్డారు. తమకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ మద్దిపాడు-వెల్లంపల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై రైతుల ఆందోళనకు దిగారు. పొగాకు బేళ్లను రహదారిపైకి తీసుకువచ్చి తగలబెట్టారు. విషయం తెలుసుకున్న మద్దిపాడు పోలీసులు రైతులతో మాట్లాడి.. ఆందోళన విరమింపజేశారు.

రేపు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల జూలై కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల జూలై నెల కోటాను శనివారం టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం ఏప్రిల్ 19 ఉదయం 10 గంటల నుండి 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన యాత్రికులు ఏప్రిల్ 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి టికెట్లు మంజూరవుతాయి. 22న ఆర్జిత సేవా టికెట్లను, 23న అంగప్రదక్షిణం టోకెన్లను, శ్రీవాణి టికెట్ల ఆన్‌లైన్ కోటాను, వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటాను, 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

JM FINANCIAL

జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిఫై నంబర్: U67190MH2007PLC74287
నమోదిత కార్యాలయం : 7వ అంతస్తు, సినెర్జీ, అప్పా సాహెబ్ మారత్ మార్గ్, ప్రభాదేవి, ముంబై-400025
వెబ్‌సైట్: www.jmfinancialarc.com

సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రోహన్ సావంత్-9833143013 3. సింధూజ పిల్లై-022-6224 1676,

ఇ-వేలం విక్రయ నోటీసు- తదుపరి అమ్మకం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ("సర్ఫేసీ యాక్ట్") యొక్క సెక్షన్ 5(1) (బి) క్రింద పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లోన్ హుల్ అసైన్ చేయబడిన (క్రింద పేర్కొన్న లోన్లతో సహా) అంతర్గీనతో కలిపి దానిపై క్రెడిట్ చేయబడిన సెక్యూరిటీ ఇంట్రస్ట్‌తో పాటు అన్నీ హక్కులు, టైటిల్ మరియు దానిపై వడ్డీ, జెఎమ్ఎఫ్ ఎఆర్‌సి (జెఎమ్)కి అనుకూలంగా అనుసరించి తేది 29 మార్చి, 2023 నాటి వైడ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ("అసైన్‌మెంట్ అగ్రిమెంట్") అనుసరించి (ఇక్కడ అసైనీగా సూచిస్తారు) జెఎమ్ఎఫ్ఎఆర్‌సి-అరణ్య-ట్రస్ట్ యొక్క ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తుంది. అసైన్‌మెంట్/సర్వీస్ అగ్రిమెంట్ ప్రకారం అన్ని కార్యాచరణ మరియు విధానాల ప్రక్రియలను సులభతరం చేయడానికి సర్వీస్ ప్రొవైడర్/కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహరించడానికి పిసిహెచ్ఎఫ్ఎల్‌కి అధికారం ఉందని మరియు నియమించబడిందని తెలియజేయడం.

సర్ఫాసీ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా ఇక్కడ క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ని రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు **'ఎక్కడ ఉందో అక్కడే', "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే"** ప్రాతిపదికన భౌతిక స్వాధీనంచేసుకొన్న చేసుకోవడం జరిగినది. స్థిరాస్తి కొనుగోలు కొరకు దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి :

లోన్ కోడ్/శాఖ/రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	బయానా మొత్తం (ఇఎమ్‌డి) (10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (15.04.2025)
లోన్ కోడ్ నం.: 08800001593, నెల్లూరు (శాఖ), గొహర్ షేక్ (రుణగ్రహీత), రెహమత్ షేక్ (సహ రుణగ్రహీత1) బాబూలాల్ షేక్ (సహ రుణగ్రహీత 2) కహీద షేక్ (హామీదారు 1)	తేది : 20.07.2021, రూ.65,09,643/- (అరవై ఐదు లక్షల తొమ్మిది వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)	ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం : ఎస్‌వై.నం.114/4ఎ, ప్లాట్ నం.53, చంగలమ్మ నగర్, టాడా కండ్రిగ, టాడా నెల్లూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524401.	రూ.57,75,000/- (యాభై ఏడు లక్షల డెభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ.5,77,500/- (ఐదు లక్షల డెభై ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	రూ.89,08,929/- (ఎనభై తొమ్మిది లక్షల ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది: 06.05.2025, ఉ॥11.00గం.ల నుండి మ॥1.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ సమర్పణకు చివరి తేది : 05.05.2025, సా॥ 4.00గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి అమ్మకం కొరకు అందించబడిన లింక్ **https://www.jmfinancialarc.com/Home/Assetsforsale** లేదా **https://www.bankauction.in** ని చూడండి.

సర్ఫాసీ యాక్ట్ క్రింద రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు చట్టపరమైన 15 రోజుల అమ్మకం నోటీసు

పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారు సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని వేలం తేదీకి ముందు వరకు వచ్చిన వడ్డీతో పూర్తిగా చెల్లించాలని గమనించగలరు, విఫలమైతే ఏ ఆస్తిని వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే, రుణగ్రహీత/హామీదారుల నుండి వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందబడుతుంది.

తేది : 18.04.2025, ప్రదేశం : ఎ.పి. **సం/- (అధీకృత అధికారి), (అరణ్య-ట్రస్ట్)**

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్
- పలు జిల్లాల్లో మున్సిపల్ కార్మికుల ఆందోళనలు

విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-యంత్రాంగం

మున్సిపాల్టీ, కార్పొరేషన్, నగర పంచాయతీల్లో పనిచేసే మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్తులో పోరాటాన్ని చవిచూడాల్సి ఉంటుందని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్చరించింది. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా పలుజిల్లాలో ఆందోళనలు చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆప్కాస్‌ను రద్దు చేసి మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులను ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలని, పనిముట్లు, సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అధికారులతో చర్చల సందర్భంగా కుదుర్చుకున్న నిర్ణయాలకు జీఒలు విడుదల చేయాలన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వివిఎంసిలోని అన్ని విభాగాల అధికారులకు వినపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్.జ్యోతిబసు, నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ పాల్గొని మాట్లాడారు. విశాఖలోని జివిఎంసి జోనల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. జివిఎంసి జోన్ 4 కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం అధ్యక్షులు టి.నూకరాజు మాట్లాడారు. భీమిలి, మధురవాడ, వేపగుంట ప్రాంతాల్లోని జోనల్ కార్యాలయాల ఎదుట నిరసనలు తెలిపి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలు చేశారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని పలు మున్సిపాల్టీల్లో కార్మికులు నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు ధర్నా నిర్వహించారు.

త్వరలో కెనడాలో ఆర్థిక మాంద్యం..!

అటావా : అమెరికా ప్రేరేపించిన వాణిజ్య యుద్ధం తమ దేశంలో తీవ్ర ప్రతికూలతలను చూపనుందని బ్యాంక్ ఆఫ్ కెనడా ఆందోళన వ్యక్తం చేసింది. అధిక టారిఫ్‌లతో నెలకొన్న తీవ్ర అనిశ్చితి కారణంగా ఈ ఏడాది ద్వితీయార్థంలో తమ దేశం ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ట్రంప్ వాణిజ్య విధానాలతో కెనడాతో పాటు ప్రపంచ వృద్ధి తాత్కాలికంగా బలహీనపడుతుందని పేర్కొంది. కెనడాలో ద్రవ్యోల్బణం పెరగనుందని ఆందోళన వ్యక్తం చేసింది.

సుంకాలు దీర్ఘకాలిక ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారితీయడం ద్వారా కెనడా భారీ మాంద్యంలోకి ప్రవేశించనుందని పేర్కొంది. మార్చి త్రైమాసికంలో జిడిపి 1.8 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. ఇంతక్రితం 2 శాతం వృద్ధి అంచనాతో పోల్చితే తక్కువేనని తెలిపింది. మాంద్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వ వ్యూహాత్మక ఆర్థిక జోక్యాలు అవసరమని సూచించింది.

ప్రొద్దుటూరులో 15 కిలోల బంగారం పట్టివేత

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో భారీగా బంగారం పట్టుబడింది. వాహన తనిఖీల్లో 15 కిలోల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కడప వన్‌టౌన్ సిఐ రామకృష్ణారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ప్రొద్దుటూరులోని రామేశ్వరం జాతీయ రహదారిపై పోలీసులు గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. ప్రొద్దుటూరు నుంచి తాడిపత్రి వైపునకు వెళ్తున్న కారును తనిఖీ చేయగా అందులో బంగారు ఆభరణాలను గుర్తించారు. ఆభరణాలను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా హైదరాబాద్‌కు చెందిన అనుమోల్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ కోసం తీసుకెళ్తున్నట్లుగా నిర్ధారించారు. స్వాధీనం చేసుకున్న ఆభరణాలను ఆదాయ పన్ను శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాటి విలువను లెక్కించి జిఎస్‌టి అధికారులకు అప్పగించారు.

వర్మి కంపోస్టుపై అవగాహన అవసరం

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఇడి అర్జున్‌రావు

ప్రజాశక్తి - ఉంగుటూరు (ఏలూరు జిల్లా)

అన్ని రకాల చెత్తను వేరు చేసి, వాటిని సంపద తయారీ కేంద్రాల ద్వారా వర్మి కంపోస్టును తయారు చేసేలా పంచాయతీలు దృష్టి సారించాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ (ఎస్ఎసి) కార్యనిర్వహణ డైరెక్టర్-2 డాక్టర్ ఎ.అర్జున్‌రావు అన్నారు.

ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు సంపద తయారీ కేంద్రాన్ని పలు శాఖల అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్లతో కలిసి ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అర్జున్‌రావు మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా చూడాలన్నారు. గ్రామాల్లో చెత్తను ఎస్‌డబ్ల్యూపి షెడ్డుకు వచ్చేలా క్లాప్ మిత్ర, గ్రీన్ అంబాసిడార్లతో పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

వర్మి కంపోస్టుపై ప్రతి గురువారం సచివాలయాల్లో వ్యవసాయ శాఖ సహాయకుల ద్వారా రైతులకు అవగాహన కల్పించి పొలాల్లో సేంద్రీయ ఎరువుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా మందులు లేని స్వచ్ఛమైన ఆహార ఉత్పత్తులతో అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామ సర్పంచ్ బండారు సింధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్, విస్తరణ అధికారి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి బి.రవిచంద్రకుమార్ పాల్గొన్నారు.

పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల

- మంత్రి ఎన్ఎండి ఫరూక్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రం